ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 28.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ రోజు ప్రారంభమవుతాయి.
2. భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ముగింపుకు రావడం భారత్–ఈయూ సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
3. పౌర విమానయాన ప్రదర్శన వింగ్స్ ఇండియా 2026 ఈరోజు హైదరాబాద్ లో ప్రారంభమవుతుంది.
4. అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ పోటీలో నిన్న బులవాయోలో జరిగిన మ్యాచ్ లో భారత్, జింబాబ్వేపై 204 పరుగులతో విజయం సాధించింది.

----------------------------

**Parliament Budget Sessions**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమవుతాయి. లోక్‌సభ, రాజ్యసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. రేపు ఆర్థిక సర్వేను సభలో ప్రవేశపెడతారు. కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ సమావేశాల తొలి విడత ఈరోజు నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతుంది. రెండో విడత మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహిస్తారు. బడ్జెట్ సమావేశాలలో మొత్తం 30 సార్లు సభ సమావేశమవుతుంది.

**NSD**

---------------------------

**All Party Meeting**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందుగా, కేంద్ర ప్రభుత్వం నిన్న న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. రాజ్యసభలో సభా నాయకుడు జేపీ నడ్డా, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్‌వాల్ డాక్టర్ ఎల్ మురుగన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్, ద్రవిడ మున్నేట్ర కజగం నేత తిరుచ్చి శివ, తృణమూల్ కాంగ్రెస్ నేత సాగరిక ఘోష్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్ తదితరులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు... బడ్జెట్ సమావేశాల తొలి భాగంలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుందని, అనంతరం రెండు సభల్లో బడ్జెట్‌పై చర్చ జరుగుతుందని తెలిపారు. సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన కోరారు.

**S/B - KIRAN RIJIJU**

**NSD**

---------------------------

**NCC PM Rally**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వార్షిక ఎన్‌సీసీ ప్రధాన మంత్రి ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. న్యూఢిల్లీలోని కారియప్ప పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరుగుతుంది. దేశం ప్రధానం కర్తవ్య నిష్ఠ ప్రధానం అనే ఇతివృత్తంగా ఈ ఏడాది ర్యాలీ జరగనుంది. భారతీయ యువతలో కర్తవ్యబోధ, క్రమశిక్షణ జాతీయ నిబద్ధతను ప్రతిబింబించేలాగా ఈ ర్యాలీ నిర్వహిస్తారు. నెలరోజుల పాటు సాగిన ఎన్‌సీసీ గణతంత్ర దినోత్సవ శిబిరం 2026కు ముగింపుగా ఎన్‌సీసీ పీఎం ర్యాలీ నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 2,406 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిలో 898 మంది బాలిక క్యాడెట్లు ఉన్నారు. అలాగే 21 విదేశాల నుంచి 207 మంది యువజనులు, అధికారులు కూడా ఈ

ర్యాలీలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు, రాష్ట్రీయ రంగశాల, nss సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**NSD**

---------------------------

**REV PM MODI – FTA**

భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) భారత్–ఈయూ సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఒప్పందం ఖరారు జరిగేలాగ నిర్మాణాత్మక దృక్పథం, నిబద్ధతతో సహకరించిన యూరప్ దేశాల నాయకులందరికీ సామాజిక మాధ్యమాల ద్వారా మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఒప్పందం ఆర్థిక సంబంధాలను బలపరుస్తుందని, ఇరు దేశాల ప్రజలకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని, సుసంపన్న భవిష్యత్తు కోసం భారత్–యూరప్ భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తుందని మోదీ పేర్కొన్నారు.

**S/B – PM MODI**

**NSD**

---------------------------

**Droupadi Murmu**

భారత్ యూరప్ మధ్య సంబంధాలు కేవలం సమకాలీన ప్రయోజనాలతో మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యం, బహుళత్వం, స్వేచ్ఛాయుత మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వంటి ఉమ్మడి విలువలతో అనుసంధానమై ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచ వాతావరణంలో ఈ సూత్రాలే దేశాలను ముందుకు నడిపిస్తున్నాయని ఆమె అన్నారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా ఫాన్ డర్ లియెన్ గౌరవార్థం నిర్వహించిన విందులో రాష్ట్రపతి మాట్లాడారు. భారత్–యూరోపియన్ యూనియన్ సంబంధాలలో ఆర్థిక సహకారం ఒక ప్రధాన మూల స్థంభమని రాష్ట్రపతి పేర్కొన్నారు. వాణిజ్యం, పెట్టుబడులను పరస్పర సంపద, సామాజిక పురోగతికి సాధనాలుగా భారత్ యూరోపియన్ యూనియన్ ఈ ఒప్పందాన్ని ఉపయోగించుకుంటాయని చెప్పారు. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య

ఒప్పందంపై చారిత్రాత్మక చర్చలు విజయవంతంగా ముగియడంపై రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------

**PRADHAN- UGC REGULATION**

క్యాంపస్‌లలో కుల వివక్షను ఎదుర్కొనేందుకు కొత్తగా జారీ చేసిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మార్గదర్శకాలను దుర్వినియోగం చేయబోమని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ వివక్ష పేరుతో చట్టాన్ని ఎవరూ దుర్వినియోగం చేయకుండా చూడటం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు యూజీసీ సంయుక్త బాధ్యత అని ఈ అంశం సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఉందని, రాజ్యాంగ పరిమితులలోనే అన్ని చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

**S/B – DHARMENDRA PRADHAN**

ఈ నెల 13వ తేదీన జారీ చేసిన నిబంధనల్లో, ఉన్నత విద్యాసంస్థలు కుల వివక్షతో సహా ఏ రూపంలోని వివక్షను ఎదుర్కొనేందుకు సమాన అవకాశ కేంద్రాలు, ఈక్విటీ కమిటీలను, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలను 24 గంటల హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలని యూజీసీ ఈ మార్గదర్శక సూత్రాల్లో పేర్కొంది. ఈ చర్యల వల్ల విద్యార్థులకు మరింత సురక్షితమైన, సమగ్ర విద్యా వాతావరణాన్ని సృష్టించడమే కాకుండా, వివక్షకు వ్యతిరేకమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రూపొందించారు.

**NSD**

---------------------------

**WINGS INDIA 2026**

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన 'వింగ్స్ ఇండియా 2026' ఈరోజు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభమవుతోంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భారత విమానయాన రంగం ఎదుగుదల, ప్రపంచ విమానయాన

భవిష్యత్తు లో జరిగే పరివార్తనాన్నిప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా విమాన ప్రదర్శనలు, ఏరోబాటిక్ ఫ్లయింగ్ షోలు, ఉన్నత స్థాయి ప్రపంచ విమానయాన సదస్సు, సీఈఓ రౌండ్‌టేబుల్స్, విమానయాన ఉద్యోగ మేళా, విద్యార్థుల ఆవిష్కరణ పోటీలు ఈ కార్యక్రమంలో భాగంగా ఉంటాయి. రష్యా, సింగపూర్, మాల్దీవులు, మంగోలియా, ఒమన్, ఖతార్, యూరోపియన్ యూనియన్, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా సహా 20 దేశాల నుంచి మంత్రిస్థాయి, అధికారిక విదేశీ ప్రతినిధి బృందాలు వింగ్స్ ఇండియా 2026కు హాజరు కానున్నాయి.

**NSD**

---------------------------

**Brahmaputra Boat capsize**

అస్సామ్ లో, బ్రహ్మపుత్ర నదిలో నాటు పడవ బోల్తా పడడంతో ఏడుగురు మరణించారు. మృతుల్లో ఎక్కువ గా మహిళలు, పిల్లలు ఉన్నారు. అస్సామ్ లోని బార్పేట జిల్లా లో రహంపూర్, బర్థోల మధ్య ప్రయాణిస్తున్న ఈ పడవ ప్రమాదానికి గురైంది. SDRF, మత్స్యకారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

**NSD**

---------------------------

**TELANGANA POLLS**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. 7 మున్సిపల్ కార్పొరేషన్లు,, 116 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిన్న విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమీక్ష అనంతరం వెలువడిన ఈ నోటిఫికేషన్ తో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ ఎన్నికల ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. షెడ్యూల్ ప్రకారం.. ఈ రోజు నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 31న నామినేషన్ల పరిశీలన, వచ్చే నెల 3న ఉపసంహారణకు గడువుగా నిర్ణయించారు. అదే రోజు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. వచ్చే నెల 11న

పోలింగ్ నిర్వహించి, 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్ల ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరగనుంది.

**DESK**

---------------------------

**IMD- MORNING**

**ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఛండీఘర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ లో** రేపటి వరకు దట్టమైన పొగమంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఛండీఘర్, హర్యానాలలో తీవ్రమైన చలి నెలకొంటుందని కూడా హెచ్చరించింది.

**NSD**

---------------------------

**Under-19 Cricket World Cup**

పురుషుల అండర్-19 క్రికెట్ ప్రపంచకప్‌లో, నిన్న సాయంత్రం బులావాయోలో జరిగిన సూపర్ సిక్స్ దశ మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ 204 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో గ్రూప్-2 పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంది.

**NSD**

---------------------------

**REV PM MODI - FTA**

**Prime Minister Narendra Modi today said conclusion of the India-EU Free Trade Agreement today marks a significant milestone in India - EU relations. In a social media post, Mr Modi thanked all the leaders of Europe over the years for their constructive spirit and commitment in making this possible. He noted that this agreement will deepen economic ties, create opportunities for people and strengthen the India-Europe partnership for a prosperous future.**

In a series of social media posts, Mr Modi said this landmark deal between the second largest and fourth largest economies of the world promises to create unprecedented opportunities and open new avenues of growth as well as cooperation. He added that this deal will benefit the entire global

community. The Prime Minister said the agreement would help create quality jobs in key sectors, enable further mobility for the youth, professional talent, students and researchers and unlock the potential of the digital age. He said the trade deal will foster innovation and strengthen economic ties for mutual growth. Mr Modi highlighted that together, India and the EU are moving ahead with trust and ambition towards a prosperous as well as sustainable future. Prime Minister Modi said the FTA reflects the shared resolve to shape a stable, prosperous and future-ready economic relationship. Prime Minister Modi said today is a day that will be remembered forever, and marked indelibly in history. He added that this is a milestone in India-EU relations which will strengthen economic ties, create jobs for youth, opportunities for businesses, foster shared prosperity, and build stronger global supply chains.

**BRAHMAPUTRA-BOAT CAPSIZE**

In Assam, seven passengers, mostly women and children, feared missing a overloaded country boat capsized in the Brahmaputra River. The boat was operating between Rahampur and Barhola Chenga in Assam's Barpeta district today. Rescue operations involving SDRF and fishermen are underway to trace and rescue the missing persons.

**<><><>**

The Budget Session of Parliament will begin today. The session will begin with the address of President Droupadi Murmu to the joint sitting of both Houses of Parliament. The Economic Survey will be tabled tomorrow and the Union Budget will be presented on Sunday 1st February. The first phase of the budget session will be held from today till 13th February. The second phase will take place from 9th March to 2nd April. There will be 30 sittings during the session.

**<><><>**

Government convened an all Party Meeting in New Delhi yesterday, ahead of the Budget Session of Parliament. Defence Minister Rajnath Singh chaired the meeting. Leader of the House in Rajya Sabha J P Nadda, Union Parliamentary Affairs Minister Kiren Rijiju, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan were present at the occasion. Congress leader Jairam Ramesh, Dravida Munnetra Kazhagam Leader Tiruchi Shiva, Trinmool Congess leader Sagarika Ghose, Samajwadi Party MP Ramgopal Yadav attended the meeting among others.

Speaking to the media after the meeting, Union Parliamentry Affairs Minister Kiren Rijiju said that the first part of the Budget Session will have motion of thanks on President's address, later discussion on Budget will be held in both the houses. Mr Rijiju requested all the parties to cooperate in running the session smoothly.

**<><><>**

Prime Minister Narendra Modi will address the Annual NCC PM Rally at Cariappa Parade Ground in New Delhi today. The theme of this year’s rally is Rashtra Pratham - Kartavya Nishtha Yuva. This rally reflects the spirit of duty, discipline and national commitment among India’s youth. The NCC PM Rally will mark the grand culmination of the month-long NCC Republic Day Camp 2026. It witnessed the participation of two thousand 406 NCC cadets from across the country, including 898 girl cadets. The rally will also see the participation of 207 youth and officers from 21 foreign countries. On the occasion, a vibrant cultural programme will be presented by NCC cadets, members of Rashtriya Rangshala and National Service Scheme, showcasing their role in nation building, social service and character development.

**<><><>**

President Droupadi Murmu has said, India and Europe are connected not only by contemporary interests, but also by shared values such as democracy, pluralism, and an open market economy. She said, these principles guide the nations in a rapidly changing global environment. The President was speaking at the banquet hosted in the honour of President of the European Council António Costa and President of European Commission Ursula von der Leyen at Rashtrapati Bhavan yesterday evening. President Murmu said that economic cooperation is a key pillar of India-European Union relations. She said, India and EU view trade and investment as instruments of shared prosperity and social progress. The President expressed happiness over the successful conclusion of the historic negotiations on the India-EU Free Trade Agreement, adding that it will bring significant positive changes to the lives of the people of both nations.

**<><><>**

Wings India 2026, Asia’s largest civil aviation event will begin today at Begumpet Airport in Hyderabad. The four-day event will showcase the rise of Indian Aviation and the Future of Global Flight. The event will feature an elaborate and world class international exhibition, static aircraft

displays and aerobatic flying shows, high-level global aviation conference, CEO roundtables, B2B and B2G meetings, aviation Job Fair and Student Innovation Competition. Ministerial-level and official foreign delegations from 20 countries, including Russia, Singapore, Maldives, Mongolia, Oman, Qatar, European Union, UK, France, Germany, USA will attend Wings India 2026.

**<><><>**

In the Men's Under-19 Cricket World Cup, India moved to the top of the Group 2 points table with a convincing win over hosts Zimbabwe by 204 runs in the Super Six stage match in Bulawayo yesterday evening.

**<><><>**

**TRIPTI MP-I 28.01.2026**

**IMD- MORNING**

India Meteorological Department, IMD has forecast dense fog over Delhi, Haryana, Punjab, Chandigarh, Himachal Pradesh, Uttar Pradesh, Madhya Pradesh, Rajasthan and Bihar till tomorrow. Cold wave conditions are likely to prevail in Himachal Pradesh, Punjab, Chandigarh, Haryana, and Delhi for next two to three days. Sub Himalayan West Bengal and Sikkim may experience thunderstorm and hailstorm.

Thunderstorm accompanied with lightning and gusty winds will be seen over Uttarakhand, Bihar and East Uttar Pradesh, Chhattisgarh and East Madhya Pradesh. According to IMD, squally weather is likely to prevail over Gulf of Mannar and Comorin area till Friday.

**ARZOO/0635**

**TRIPTI MP-I 28.01.2026**

**PRADHAN- UGC REGULATION**

The Government has assured that the new University Grants Commission (UGC) guidelines are to address caste-based discrimination on campuses and it will not be misused. Talking to media yesterday,

Education Minister Dharmendra Pradhan said, this is the responsibility of Centre, State governments and UGC, to ensure no misuse of the law in the name of discrimination. The Minister said, the matter is under the supervision of the Supreme Court and all actions will be carried out within the ambit of the Constitution.

**BYTE- DHARMENDRA PRADHAN**

Earlier in a regulation issued on 13th of this month, the UGC stated that higher education institutions are required to set up Equal Opportunity Centres, Equity Committees, grievance redressal systems and round the clock helplines to address caste based or any form of discrimination. According to the Government, these measures aim to create safer, more inclusive learning environments for all students and to strengthen anti-discrimination framework.

**CB/ VISHNU/ARZOO/0615**